క్లుప్తంగా

బురిడీ బాబాల మాటలకు మోసపోకండి



అగ్ని విన్యాసం చేస్తున్న జేవీవీ నాయకులు

గుంతకల్లు: బురిడీ బాబాల మాయమాటలను నమ్మి మోసపోవద్దని జన విజ్ఞాన వేదిక నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం దొనిముక్కల రోడ్డులోని నందమూరి తారక రామారావు మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో జేవీవీ నేత లక్ష్మీప్రసాద్‌యాదవ్ మ్యాజిక్ ప్రదర్శించారు. జేవీవీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ హరిప్రసాద్‌యాదవ్ మాట్లాడుతూ బురిడీ స్వాములు ఇలాంటి టెక్నిక్‌లను ఉపయోగిస్తూ ప్రజలను మోసం చేస్తుంటారన్నారు. ప్రతి ఒక్కరూ వీటిపై అవగాహన పెంచుకొని మోసాలను తిప్పి కొట్టాలని సూచించారు. పాఠశాల హెచ్‌ఎం స్రవంతి, ఉపాధ్యాయులు కవిత, చంద్రరావు, లలిత, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

పేదల పక్షపాతి జగనన్న



సమస్య తెలుసుకుంటున్న కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి

తాడిపత్రిటౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల పక్షపాతి అని ఎమ్మెల్యే తనయుడు, యువనేత కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి అన్నారు. మండలంలోని వెంకటాంపల్లిలో మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నవరత్నాల పథకాల ద్వారా పేదలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రంగారావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పల్లెనాగేశ్వరరెడ్డి, నాయకులు పరమేశ్వరరెడ్డి, కొండారెడ్డి, ఆదిశేషయ్య, ప్రసాద్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి, సుధాకర్, మునిరెడ్డి పాల్గొన్నారు.

పామిడిలో బ్లడ్ స్టోరేజీ పాయింట్‌కు అనుమతి

పామిడి: స్థానిక కమ్యూనిటీ ఆసుపత్రిలో బ్లడ్ స్టోరేజీ పాయింట్ ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చినట్లు ఆసుపత్రి వైద్యాధికారి ఎల్లప్ప మంగళవారం తెలిపారు. ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి చొరవతో బ్లడ్ స్టోరేజీ పాయింట్ మంజూరైందన్నారు. బుధవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకూ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

తాగునీటి సమస్య పరిష్కరించండి



మున్సిపల్ కౌన్సిల్ మీట్‌లో తాగునీటి సమస్యను వివరిస్తున్న కౌన్సిలర్లు

గుత్తి: మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని కౌన్సిలర్లు కోరారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం మున్సిపల్ చైర్ పర్సన్ వన్నూర్‌బీ, కమిషనర్ శ్రీనివాసులు కౌన్సిల్ సమావేశాన్ని ప్రారంభించారు. కౌన్సిలర్లు బుసా రూపావతి, రాజేశ్వరి, నజీర్, ఫరూక్, అరవింద్ బాబు, వాల్మీకి శివ, కేవీ రమణ, వరదరాజులు, ఖాజా ఖాన్, నరేష్ తదితరులు మాట్లాడుతూ ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తుండటంతో పలు చోట్ల గొడవలు జరుగుతున్నాయన్నారు. కొళాయిలకు నీటిని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. త్వరలోనే తాగునీటి సమస్య పరిష్కరిస్తామని చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, డీఈ రఘు హామీ ఇచ్చారు.

ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులకు అవకాశం



బీఎల్‌ఓలకు ముసాయిదా ఓటరు జాబితాను అందజేస్తున్న దృశ్యం

గుంతకల్లు రూరల్: ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులకు అవకాశం ఉందని, ఓటర్లు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ రాము సూచించారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో ఆయన బీఎల్వోలు, సూపర్‌వైజర్లతో సమావేశం నిర్వహించారు. అక్టోబర్ 27న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురించామన్నారు. ముసాయిదా ఓటర్ల జాబితా బీఎల్వోల వద్ద అందుబాటులో ఉంటుందని, జాబితా పరిశీలించుకోవాలని తెలిపారు. వచ్చే ఏడాది జనవరి 5న తుది ఓటర్ల జాబితాను ప్రచురిస్తామన్నారు.

సచివాలయ వ్యవస్థతో గ్రామ స్వరాజ్యం

● ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి





గ్రామ సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, టీడీపీ నాయకులను వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న దృశ్యం

యాడికి: సచివాలయ వ్యవస్థ ఏర్పాటుతో గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సాధ్యమైందని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. రాయలచెరువు గ్రామంలో సచివాలయం నం: 2 భవనాన్ని మంగళవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు గ్రామాల్లోనే అన్ని సేవలు పొందాలనే గొప్ప ఆశయంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టారన్నారు. ప్రజలు సచివాలయ, రైతు భరోసా కేంద్రం, హెల్త్ వెల్‌నెస్ సెంటర్ల సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. చంద్రబాబు 14 ఏళ్లు సీఎంగా ఉన్నా ప్రజలు జీవితాంతం గుర్తుంచుకునేటట్లు ఒక్క పథకం కూడా తీసుకురాలేదన్నారు. సర్పంచు తలారీ అరుణ, వైస్ ఎంపీపీలు హసీనా భేగం, చెన్నప్ప, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు వెంకటరామిరెడ్డి, ఉప సర్పంచులు కాసా చంద్రమోహన్, ప్రవీణ్‌కుమార్ యాదవ్, సర్పంచులు పద్మనాభరెడ్డి, సంజీవరాయుడు, నాయకులు రషీద్, నాగేష్, రవికాంత్ ఉపేంద్ర గౌడ్, శివయ్య,ఎఫ్ఎసీ తహసీల్దార్ బాలమ్మ,ఈఓపీఆర్డీ వెంకటేశ్వర్లు, సచివాలయాల మండల కన్వీనర్ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి చేరిక

యాడికి: రాయలచెరువులో మంగళవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సమక్షంలో కేశవరాయుని పేటకు చెందిన టీడీపీ కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో రాయలచెరువు గ్రామానికి చెందిన జింకా సోమశేఖర్, కేశవరాయునిపేటకు రంగప్రసాద్, పుల్లన్న, గంగన్న, సుంకన్న, సాయి కుమార్, పెనుగొండ నాగేంద్ర, రమేష్, గంగాదర్, సుధాకర్, గణేష్, సీలేష్, పార్థుడు, రాజు, సురేష్, వీరేష్, అశోక్ కుమార్, నాగార్జున, సుంకన్న తో పాటు మరో 11 కుటుంబాలకు చెందిన వారు ఉన్నారు. జగనన్న సంక్షేమ పాలన, ఎమ్మెల్యే పెద్దారెడ్డి నియోజకవర్గ అభివృద్ధిని చూసి పార్టీలో చేరామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో లక్షుంపల్లె సర్పంచు పద్మనాభరెడ్డి గ్రామ నాయకులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు తాత్కాలిక బెయిలే



మాట్లాడుతున్న రాజశేఖర్‌రెడ్డి

గుంతకల్లు: టీడీపీ అధినేత చంద్రబాబుకు తాత్కాలిక బెయిల్ మాత్రమే మంజూరు చేశారని, నాలుగు వారాలు తరువాత తిరిగి జైలుకు వెళ్లక తప్పదని వైఎస్సార్‌సీపీ ఐటీ విభాగం జిల్లా అధ్యక్షుడు వై.రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన మంగళవారం గుంతకల్లులో విలేకరులతో మాట్లాడారు. కోర్టు కేవలం బాబు వయస్సు, ఆరోగ్యం రీత్యా తాత్కాలిక బెయిల్ మంజూరు చేసిందని, ఆయన ఇంకా నిజాయితీని నిరూపించుకోవాల్సిందన్నారు. అప్పుడే టీడీపీ నాయకులు సంబరాలు చేసుకోవడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. గతంలో జరిగిన అన్యాయాలను దృష్టిలో ఉంచుకుని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన వికేంద్రకరణలో భాగంగా కర్నూలులో న్యాయ రాజధాని ఏర్పాటుకు రంగం సిద్ధంచేశారన్నారు. ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాన్ని దృష్టిలో ఉంచుకుని టీడీపీ నాయకులు కర్నూలులో హైకోర్టును ఆమోదం తెలిపి ఆహ్వానించాలని కోరారు.

జేసీ సోదరుల మాయమాటలు నమ్మొద్దు



పెద్దవడుగూరులో శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

పెద్దవడుగూరు : ప్రజల జీవితాలతో చెలగాటమాడి , రైతులకు అన్యాయం చేసిన జేసీ సోదరుల మాయ మాటలను ప్రజలు నమ్మొద్దని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో మార్కెట్‌యార్డు ప్రహరీ నిర్మాణానికి భూమి చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 ఏళ్లుగా ప్రజాప్రతినిధులుగా ఉన్న జేసీ సోదరులు మండల రైతులకు ఏం చేశారో చెప్పాలన్నారు. మండలానికి సాగు అందించాలని రైతులు వారి వద్దకు వెళితే హేళనగా మాట్లాడిన రోజులు మరిపోయినట్లుగా ఉన్నారని ఎద్దేవా చేశారు. తాము రైతులకు నీళ్లు ఇప్పించామని, మండలానికి ఎంతో మేలు చేశామని గొప్పలు చెప్పుకోవడం దారుణమన్నారు. జేసీ సోదరులు అధికారంలో ఉన్నప్పుడు ఏనాడైనా రెండు పంటలకు నీళ్లిప్పించారో గుర్తుకు చేసుకోవాలన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత పెద్దవడుగూరు మండలానికి రెండు పంటలకు సాగునీరు అందించడంతో పాటు పంటలు నష్ట పోయిన రైతులకు పరిహారం అందించామని తెలిపారు. రైతులకు కాలువ ద్వారా నీళ్లివ్వడానికి పూడిక తీత పనులు చేయించామన్నారు. జేసీ సోదరులు స్వార్థం కోసం చాగల్లు డ్యామ్‌కు నీరు తీసుకపోవడానికి ప్రత్యేక కాలువ ఏర్పాటు చేసుకున్నారన్నారు. అక్కడి రైతులకు కూడా పరిహారం అందించకుండా కాలువలో ఎవరైనా రైతులు మోటర్లు వేసుకొంటే వారిని ఇబ్బందులకు గురి చేశారన్నారు. మండలానికి వచ్చి స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం నేడు మొసలి కన్నీరు కార్చుతున్నాడన్నారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఎద్దుల శరభారెడ్డి, జెడ్పీటీసీ బాస్కర్‌రెడ్డి, నాయకులు రంగస్వామియాదవ్, రామచంద్రారెడ్డి, శేషారెడ్డి, వెంకటస్వామిగౌడ్, వైస్ ఎంపీపీ హరినాథరెడ్డి, సర్పంచులు వరలక్ష్మీ, మురళీ, శివకృష్ణ, నాయకులు దేవమోహన్‌రెడ్డి, వీరన్నపల్లి రాఘవేంద్ర, ముప్పాల గుత్తి ఆదినారాయణ, క్రిష్టిపాడు మల్లీశ్వరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకోవడానికే వార్డుల పర్యటన

తాడిపత్రి అర్బన్: ప్రజా సమస్యలను తెలుసుకోవడానికే వార్డుల పర్యటన కొనసాగిస్తున్నట్లు ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని అంబేడ్కర్ నగర్, నూతన కూరగాయల మార్కెట్ ప్రాంతాల్లో ఎమ్మెల్యే పర్యటించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వార్డుల్లో డ్రైనేజీ సమస్య తలెత్తితే తనకు ఫోన్ చేయాలని ఎమ్మెల్యే తన ఫోన్ నంబర్‌ను కాలనీవాసులకు ఇచ్చారు. మున్సిపల్ అధికారులు, నాయకులు జనార్దన్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి, సూర్యతేజ రెడ్డి, జబ్బార్ తదితరులు పాల్గొన్నారు.

రామరాజ్యంలా జగనన్న పాలన

● ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి



నార్పలలో సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

నార్పల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన రామరాజ్యాన్ని తలపిస్తోందని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సచివాలయం-2 పరిధిలో గడప గడపకూ మన ప్రభుత్వం నిర్వహించారు. ఎమ్మెల్యేకు డప్పు వాయిద్యాలతో బాణసంచా కాలుస్తూ ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి నాలుగున్నరేళ్లలో ఆయా కుటుంబాలకు అందిన లబ్ధిని వివరించారు. స్థానికులు పలు సమస్యలు తెలియజేయగా వాటిని పరిష్కరించాలని అక్కడే అధికారులను ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రామరాజ్యంలో ప్రజలు సంతోషంగా ఉండేవారని, ఏ కష్టం వచ్చినా రాముడు అన్ని తానై ప్రజలకు అండగా ఉండేవారన్నారు. ప్రస్తుతం జగనన్న పాలనలో ప్రజలు సంతోషంగా ఉండటంతో పాటు ఆర్థికాభివృద్ధి చెందుతున్నారన్నారు. మహిళలు పురుషులతో సమానమని, ప్రతి సంక్షేమ పథకం కూడా వారికే అందేలా చూస్తున్నాడన్నారు. రాష్ట్రాభివృద్ధితో పాటు సంక్షేమ పథకాల అమలు సక్రమంగా జరుగుతున్నా ప్రతిపక్షాలు మాత్రం తప్పుదోవ పట్టించడం బాధకరమన్నారు. అనంతరం పోలీసు వారోత్సవాల్లో పాల్గొని అమరవీరుల త్యాగాలను గుర్తుచేసుకున్నారు. జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ నాగరత్నమ్మ, రాష్ట్ర ఎంఎస్ఎంఈ డైరెక్టర్ నిట్టూరు రఘునాథ్‌రెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ నార్పల సత్యనారాయణరెడ్డి, ఎంపీపీ నాగేశ్వరావు, సర్పంచు మస్నీల సుప్రియ, సొసైటీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి, ఎంపీటీసీ నారాయణమ్మ, వైఎస్సార్‌సీపీ జిల్లా అధికారి ప్రతినిధి మిద్దె కుళ్లాయప్ప, మాజీ సర్పంచు ఖాదర్‌వలిఖాన్, ఉప సర్పంచు గవ్వల శ్రీరాములు, నాయకులు గొల్ల సుధాకర్, శివయ్య ,చికెన్ గోపాల్, నాగరాజు, భరత్, నరసింహ, శ్రీకాంత్, మోహన్, సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలి



మున్సిపల్ చైర్‌పర్సన్‌కు వినతిపత్రం అందిస్తున్న విద్యార్థినులు

గుత్తి: అధ్యాపకులు, విద్యార్థినులను వేధిస్తున్న ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ సంజీత్ నాయక్ వెంటనే సస్పెండ్ చేయాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం ఆందోళన చేపట్టారు. అనంతరం ఎన్టీఆర్ సర్కిల్ వద్ద మానవహారం నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకట్‌నాయక్ మాట్లాడుతూ ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేసే వరకూ ఆందోళనలు చేస్తామన్నారు. ఇదిలా ఉండగా మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నూర్‌బీ కాలేజీని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె అధ్యాపకులు, విద్యార్థినులు, సిబ్బందితో మాట్లాడారు. ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలని చైర్‌పర్సన్‌కు వినతిపత్రం అందజేశారు. ఉన్నతాధికారులతో మాట్లాడి ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకునేలా చూస్తామని హామీ ఇచ్చారు.

రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీలకు ఎంపిక

గార్లదిన్నె: రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సతీష్ పేర్కొన్నారు. అనంతపురంలో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో మోడల్ స్కూల్ విద్యార్థులు విజయ్‌సింహారెడ్డి, శ్రీనివాసులు, యోగానంద, కేశవ్, చరణ్‌దీప్ ,సిద్దార్థ, బన్నీ, తేజ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరు త్వరలో తిరుపతిలో జరిగే పోటీల్లో పాల్గొంటారన్నారు. పీఈటీ వెంకటేష్‌ను, విద్యార్థులను ప్రిన్సిపాల్‌తోపాటు ఉపాధ్యాయులు అభినందించారు.

పామిడి: ఖాదర్‌పేట జెడ్పీ హైస్కూల్ విద్యార్థినులు రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్ఎం బీ సరిత మంగళవారం తెలిపారు. అండర్-17 బాలికల విభాగంలో ఎం జాహ్నవి, పీ అనూష, కే పావని ప్రతిభ చాటడంతో నిర్వాహకులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారన్నారు. ఈసందర్భంగా విద్యార్థినులను ఉపాధ్యాయులు అభినందించారు.

సుంకులమ్మకు నక్లెస్ బహూకరణ

యాడికి: రాయలచెరువులోని సుంకులమ్మ అమ్మవారికి మంగళవారం గ్రామానికి చెందిన ఈడిగ కుళ్లాస్వామి, రూపాదేవి దంపతులు రూ.2 లక్షల విలువ చేసే నక్లెస్‌ను బహూకరించారు. అన్నదానం ఏర్పాటు చేశారు. గ్రామపెద్దలు భీమలింగప్ప చౌదరి, నాగచంద్రయ్య గౌడ్, భాస్కర్‌చౌదరి పాల్గొన్నారు.

లోకో పైలెట్ సేవలు ప్రశంసనీయం

గుంతకల్లు: రాజధాని ఎక్స్‌ప్రెస్ లోకో పైలట్ యం.శంకర్‌నాయక్ ప్రశంసనీయమని వక్తలు పేర్కొన్నారు. స్థానిక రైల్వే ఇనిస్టిట్యూట్‌లో మంగళవారం లోకో పైలట్ ఉద్యోగ విమరణ సభ ఏర్పాటు చేశారు. లోకో పైలట్ దంపతులను గిరిజన ఉద్యోగుల సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు.

సంక్షిప్త సమాచారం

నేడు క్రిష్టిపాడు సచివాలయం ప్రారంభం

పెద్దవడుగూరు : క్రిష్టిపాడు గ్రామంలో బుధవారం ఉదయం 11 గంటలకు గ్రామ సచివాలయం-2 భవనాన్ని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రారంభించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కన్వీనర్ ఎద్దుల శరభారెడ్డి తెలిపారు. మండలంలోని కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో ఆరోగ్య భద్రత

గుంతకల్లుటౌన్: జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజలకు ఆరోగ్య భద్రత లభిస్తోందని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్.భవాని తెలిపారు. మంగళవారం మండీబజార్ వాటర్ ట్యాంక్ ఆవరణలోని 18వ సచివాలయంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య విశేష స్పందన లభించింది. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సజీవ్, స్పెషలిస్టు వైద్యులు శ్రీనివాసయాదవ్, హరిత, అల్మాస్, జాన్‌లు సుమారు 450 మందికి వైద్యపరీక్షలను నిర్వహించి, మందులను పంపిణీ చేశారు. మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ కెఎస్.లావణ్య పాల్గొన్నారు.

గుంతకల్లు రూరల్: వైటీ.చెరువు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. వైద్యులు 620 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను అందజేశారు. ఎంపీపీ బీవీ మాధవి, ఎంపీడీవో వెంకటరమణప్ప, ఈవోఆర్డీ నరసింహులు, కోఆప్షన్ సభ్యుడు సిపాయి బాషా తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ నాయకుడికి గాయాలు

గుత్తి: పట్టణంలోని మన్రో సత్రం సమీపంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వైఎస్సార్‌సీపీ నాయకుడికి గాయాలయ్యాయి. వైఎస్సార్ సీపీ సీనియర్ నేత బోయ శివయ్యకు బైక్‌పై ఆర్టీసీ బస్టాండ్ వైపు నుంచి ఎన్టీఆర్ సర్కిల్ వైపు వెళుతుండగా ఎదురుగా మరో బైక్ వచ్చి ఢీ కొంది. శివయ్య కాళ్లు, చేతులకు గాయాలయ్యాయి. స్థానికులు ఆయన్ను ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

గార్లదిన్నె: జంబులదిన్నె కొట్టాల సమీపంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలయ్యాయి. 108 సిబ్బంది తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణ బైక్‌పై గార్లదిన్నెకు వెళ్తుండగా శింగనమల వైపు వెళ్తున్న ఆటో ఢీకొంది. గాయపడిన అతడిని 108లో అనంతపురం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

కార్డుదారులకు కందిపప్పు

తాడిపత్రిటౌన్: మండలంలోని రేషన్ కార్డుదారులకు నవంబర్‌కు సంబంధించి కిలో చొప్పున కందిపప్పు పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ అలెగ్జాండర్ మంగళవారం తెలిపారు. కిలోకు రూ.67 చెల్లించాల్సి ఉంటుందన్నారు.

విద్యార్థులకు అభినందన

గుంతకల్లుటౌన్: ఎన్‌సీసీ క్యాంపులో ప్రతిభ కనబర్చిన ఎస్‌కేపీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులను ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మయ్య మంగళవారం అభినందించారు. సాంస్కృతిక విభాగంలో విద్యార్థులు సునీత, షాహీన, భార్గవి గోల్డ్‌మెడల్, వాలీబాల్‌లో కె.మధు సిల్వర్ మెడల్ సొంతం చేసుకున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ రవిశంకర్ శర్మ, ఎన్‌సీసీ ఆఫీసర్ బాలకృష్ణ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరిద్దాం

పెద్దపప్పూరు: గ్రామాల్లో ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరిద్దామని ఎంపీపీ వెంకటరామిరెడ్డి (రామయ్య) పేర్కొన్నారు. మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ప్రజాప్రతినిధులు పలు సమస్యలు సభ దృష్టికి తీసుకురాగా వాటి పరిష్కరానికి ఉన్నతాధికారులకు నివేదిస్తామని అధికారులు పేర్కొన్నారు. ఎంపీపీ మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పప్పక కళావతి, కోఆప్షన్ సభ్యుడు హాజీవలి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఆరుగురి బైండోవర్

పుట్లూరు: రంగరాజుకుంటకు చెందిన ఆరుగురిని మంగళవారం బైండోవర్ చేసినట్లు పోలీసులు తెలిపారు. గ్రామంలో వివాదాలకు కారణమౌతున్న ఇరువర్గాలకు చెందిన ఆరుగురిని తహసీల్దార్ మోహన్‌కుమార్ ఎదుట బైండోవర్ చేశామని పేర్కొన్నారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

యల్లనూరు: శింగవరం చిత్రావతి నది నుంచి అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టరును మంగళవారం ఏఎస్ఐ సంపత్ పట్టుకున్నారు. ట్రాక్టర్‌ను సీజ్ చేసి డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ పేర్కొన్నారు.

పోలీసుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు



బీకేఎస్‌లో కొవ్వొత్తులతో మానవహారంగా ఏర్పడిన దృశ్యం



తాడిపత్రిలో 2కే రన్‌ను ప్రారంభిస్తున్న డీఎస్పీ గంగయ్య

బుక్కరాయసముద్రం: రాష్ట్ర ప్రభుత్వం పోలీసుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు చేపడుతోందని ఏపీఎస్పీ 14వ బెటాలియన్ కమాండెంట్ గంగాధర్ రావు తెలిపారు. మంగళవారం జంతలూరు వద్ద ఉన్న ఏపీ ఎస్పీ 14వ బెటాలియన్ పోలీసు సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పోలీసుల సంక్షేమం, విధి నిర్వహణలో పోలీసులు ఇబ్బందులు, వారి యోగక్షేమాలపై వివరాలు తెలుసుకున్నారు. పోలీసులకు రావాల్సిన బెనిఫిట్స్‌పై చర్చించారు.

కొవ్వొత్తులతో ర్యాలీ

పోలీసు అమర వీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని అనంతపురం తాడిపత్రి రహదారిపై కొవ్వొత్తులపై ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ నాగేశ్వరప్ప, అసిస్టెంట్ కమాండెంట్ రమణమూర్తి, ఆర్ఐలు రాము, నాగేంద్ర, లోకేశ్వర నాయుడు ,సీతారామారావు, కృష్ణానాయక్, ఆర్ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

పామిడి: పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా సీఐ ఎం రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో 2కే రన్ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విజేతలకు సీఐ బహుమతులు అందించారు. రాత్రి కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు.

తాడిపత్రిటౌన్: పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా తాడిపత్రి రూరల్ పోలీస్‌స్టేషన్ ఆధ్వర్యంలో మంగళవారం 2కే ర న్ కార్యక్రమం నిర్వహించారు. డీఎస్పీ గంగయ్య హాజరై జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రాంభించారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్ అమరవీరుల త్యాగాలను కొనియాడారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. రాత్రి కొవ్వొత్తులతో ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో సీఐలు లక్ష్మీకాంతారెడ్డి, హమీద్‌ఖాన్ ఎస్ఐ మహ్మమద్‌గౌస్, సిబ్బంది పాల్గొన్నారు.

యల్లనూరు: మండల కేంద్రంలో మంగళవారం ఏఎస్ఐ సంపత్ ఆధ్వర్యంలో 2కే రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీసుల అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జెడ్పీ హైస్కూల్ విద్యార్థుల చేత 2కే రన్ చేయించారు. తేరు సమీపంలో మానవహారంగా ఏర్పాటు చేశారు. రాత్రి కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఎంపీటీసీ తిమోతి పాల్గొన్నారు.

గుత్తి: పట్టణంలో పోలీసు అమర వీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం సీఐ వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో 2 కే రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వారోత్సవాల ముగింపు రోజున విజేతలకు బహుమతులు అందజేస్తామని సీఐ చెప్పారు.

పెద్దవడుగూరు : ప్రజల సంక్షేమమే పోలీసులు ధ్యేయంగా పని చేస్తున్నారని సీఐ శంకర్‌రెడ్డి, ఎస్ఐ శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా 2కె రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం విద్యార్థులు, ప్రజలతో కలిసి కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టారు.

యాడికి: పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా మంగళవారం మండల కేంద్రంలో పోలీసులు 2కే రన్ నిర్వహించారు. రాత్రి విద్యార్థులతో కలిసి పోలీస్టేషన్ నుంచి గాంధీజీ విగ్రహం వరకు కొవ్వొత్తులతో ర్యాలీ చేపట్టారు. ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి, ఏఎస్ఐలు వెంకటేష్, రామాంజనేయులు, సిబ్బంది పాల్గొన్నారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితం ఆదర్శప్రాయం



గుంతకల్లులో ఐక్యతా పరుగులో పాల్గొన్న డీఎస్పీ, సిబ్బంది

గుంతకల్లుటౌన్: ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితం అందరికీ ఆదర్శప్రాయమని డీఎస్పీ యు.నరసింగప్ప తెలిపారు. జాతీయ ఏక్తా దివస్ సందర్భంగా మంగళవారం పోలీసులు ఐక్యతా పరుగు కార్యక్రమాన్ని చేపట్టారు. పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ గాంధీచౌక్ నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు పరుగుతీశారు. వన్‌టౌన్, టూటౌన్, రూరల్ సీఐలు రామసుబ్బయ్య, గణేష్, మహేశ్వరరెడ్డి, ఎస్ఐలు గోపాలుడు, సురేష్, మురహరి, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పుట్లూరు: మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బస్‌షెల్టర్ సర్కిల్‌లో మనవహారం ఏర్పాటు చేసి దేశ సమైఖ్యత కోసం ఆయన చేసిన సేవలను నినాదాల రూపంలో తెలియజేశారు.

యల్లనూరు: మండలంలోని పలు సచివాలయాల్లో మంగళవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. యల్లనూరు, గొడ్డుమర్రి తదితర సచివాలయాల్లో సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి గొడ్డుమర్రి సర్పంచు నాగరాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పంచాయతీ కార్యదర్శి అబ్దుల్ రహిమాన్, వీఆర్వో గంగన్న పాల్గొన్నారు.

పెద్దవడుగూరు: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గ్రామవీధుల్లో ర్యాలీ చేపట్టారు. హెచ్ఎం సుధాకర్ బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గుత్తి రూరల్: బేతాపల్లి ఉన్నత పాఠశాలలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 149వ జయంతిని పురస్కరించుకుని మంగళవారం జాతీయ సమైక్యతా దినోత్సవం నిర్వహించారు. హెచ్ఎం మహాలక్ష్మి పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేశారు. ఉపాధ్యాయులు ఓబుళపతి, రామకృష్ణయ్య, సులోచన, శివప్రసాద్, సాధన, రవీంద్రనాథ్ రెడ్డి, సుజాత, నిరుపమ, చంద్రకళ, రత్నకుమారి, మాదన్న పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం: సర్దార్ వల్లభాయి పటేల్ జయంతి పురస్కరించుకుని అనంతపురం తాడిపత్రి రహదారిపై మంగళవారం మండల కేంద్రంలో ఐక్యతా పరుగు నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీపీ సునీత, జెడ్పీటీసీ భాస్కర్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఐకమత్యంతో మెలగాలన్నారు. మండల ప్రత్యేక అధికారి శ్రీదేవి, ఎంపీడీఓ తేజోత్స్న, మేజర్ పంచాయతీ సర్పంచ్ పార్వతి, ఈఓఆర్డీ దామోదరమ్మ, జేసీఎస్ మండల కన్వీనర్ బయపరెడ్డి, జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం వసుంధర, పీఈటీ గోపాల్‌రెడ్డి, సెక్రటరీ సాధిక్ వలి, విద్యార్థులు పాల్గొన్నారు.